జాతీయ నులిపురుగుల నివారణపై సమీక్ష

విశాలాంధ్ర-పీసీపల్లి : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 14న జాతీయ నులి పురుగుల సమీక్ష దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని వైద్య ఆరోగ్య సిబ్బంది ఎంఆర్సి సిబ్బంది ఐసిడిఎస్ సూపర్వైజర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏఎన్ఎం లకు సూచనలు సలహాలు తెలియజేశారు. ఒకటి నుండి 19 సంవత్సరంలోపు వారందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఎంఆర్సి ఐసిడిఎస్ ప్రధానోపాధ్యాయులు ఏఎన్ఎంలు హాజరయ్యారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

సావిత్రిబాయి పూలే వర్ధంతి

విశాలాంధ్ర-పామూరు : సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి వేడుకలు స్థానిక వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటవానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మహిళా విద్యావేత్త, నిమ్న వర్గాల అభ్యున్నతికి, కులమతాలకు అతీతంగా సమాజాన్ని సావిత్రిబాయి పూలే ప్రేమించిందన్నారు. విద్య ద్వారానే స్త్రీ విముక్తి కలుగుతుందన్న నమ్మకముతో మొట్టమొదటిగా పూణేలో బాలికల పాఠశాలన ప్రారంభించిందని ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, రసూల్, శ్రీరామ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పొగాకు మాయంపై రైతులు ఆందోళన

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేంపాడు గ్రామంలో బర్లి పొగాకు రైతులు పొగాకు మాయంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేంపాడు గ్రామానికి చెందిన ఎండ్లూరి హరికృష్ణకు చెందిన నాలుగు క్వింటాళ్ల పొగాకు విలువ 50,000 వేలు ఉంటుందని, బోడపాటి వేణు బాబుకు చెందిన మూడు క్వింటాళ్ల పొగాకు విలువ 35000 విలువ ఉంటుందని వారు తెలిపారు. ముండ్లమూరు ఎస్సీ కాలనీకి చెందిన తాతపూడి సుబ్బారావు చెందిన ఐదు క్వింటాళ్ల పొగాకు తన పొలంలో ఎండబెట్టిన ఐదు క్వింటాళ్ల పొగాకును దొంగలు అపహరించుకుపోయారని ఆ పొగాకు విలువ 60,000 వేలు రూపాయల విలువ ఉంటుందని ఆయన కన్నీటి పర్యంతం అయ్యాడు. పొగాకు మండేలో ఎండబెట్టిన పొగాకు తాడులు మాయం అయ్యాయి. వాటి విలువ ఒక లక్ష 45వేలు ఉంటుందని రైతులు తెలిపారు. ఆరు కాలం కష్టపడి పండించిన పంటను దొంగలు ఆహా అపహరించు కపోవడంతో అయోమయంలో రైతులుఉన్నారు. మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

మాదకద్రవ్యాలతో పొంచి ఉన్న ప్రమాదం

- దర్శి సీఐ రామకోటయ్య

విశాలాంధ్ర-ముండ్లమూరు : మాదక ద్రవ్యాలు వాడటం వలన విద్యార్థులకు, పౌరులకు ,ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని దర్శి సీఐ జే రామకోటయ్య అన్నారు. మండలంలోని పోలవరం క్రాస్ రోడ్డు వద్ద గల వేదా ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఏఎంఎంఎస్ సుధాకర్ బాబు అధ్యక్షతన, మాదక ద్రవ్యాలపై జిల్లా ఎస్పీ మల్లికా గర్గ్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాలైన గంజాయి, హెరాయిన్, బ్రౌన్ షుగర్ వంటి మొత్తు పదార్థాలతో విద్యార్థులు జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాల వలన గుండె, లివర్, మెదడు, కిడ్నీలు చెడిపోతాయని, దాంతో మనిషి మరణ దశకు చేరతారని అన్నారు. అనుకోకుండా మాదకద్రవ్యాలు సరఫరా చేస్తూ పట్టుబడితే జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీంతో మీతో పాటు మీ కుటుంబ సభ్యులకు కూడా ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ రోడ్లు పాలు కావాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు చదువుపై ద ృష్టి సారించి జీవితంలో ఉద్యోగం సాధించాలనే ఆశతో ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాదక ద్రవ్యాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత మంచినీటి సరఫరా

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె పంచాయతీలో గల వెలుగొండ క్షేత్రంలో కొలువైన వెలుగొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని తిరుణాళ్లకు వచ్చే భక్తుల కోసం ఈ నెల 15,16, 17 తేదీలలో ట్యాంకర్ల ద్వారా ఉచిత మంచినీటి సరఫరా చేస్తున్నట్టు గార్లదిన్నె గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జవ్వాజి భాషాపతి నాయుడు తెలిపారు. నీటి సరఫరాతో పాటు శ్రీకృష్ణదేవరాయ కాపు అన్నదాన సత్రానికి 10 క్వింటాళ్లు బియ్యాన్ని విరాళంగా అందజేశారు.

వైసీపీ నాయకులతో ఎమ్మెల్యే సమావేశం

విశాలాంధ్ర-తాళ్లూరు : నియోజకవర్గ కేంద్రమైన దర్శిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నందు శుక్రవారం శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్, తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్రలు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాళ్లూరు మండల ప్రజా ప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు, వైసిపి మండల స్థాయి నాయకులు, తదితరులతో ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎన్నికల్లో తీసుకోవాల్సిన విధివిధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ యాడిక శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల స్థాయి వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అందరి దృష్టి ఎమ్మెల్సీ ఎన్నికలపైనే..

- పీడీఎఫ్ అభ్యర్థులకు పెరుగుతున్న ఆదరణ
- అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వైసీపీ
- ఓటుకు రూ. 5వేలు పంపిణీ చేస్తున్న వైసీపీ
- తీవ్ర పోటీ ఇస్తున్న టీడీపీ
- ఎన్నికలకు ఏర్పాట్లు ముమ్మరం చేసిన అధికారులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో ఎంఎల్‌సి ఎన్నికల వాతావరణం వేడెక్కింది. తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో పట్టభద్రుల స్థానానికి 22 మంది ఉపాధ్యాయ స్థానాలకు 8 మంది బరిలో ఉన్నారు. వీరిలో పీడీఎఫ్ అభ్యర్థులు అటు ఎన్నికల ప్రచారంలోను ముందుండగా ఓటర్ల నుంచి ఆదరణ స్పష్టంగా కన్పిస్తుంది. దానిని త్రిప్పి కొట్టేందుకు అధికార వైసీపీ అధికారాన్ని అడ్డంపెట్టుకొని సామ దాన దండోపాయాలను ఉపయోగిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తుంది. రాజకీయాల్లో ఎన్నడూ లేని విధంగా ఎంఎల్‌సి ఎన్నికల్లో డబ్బులను విపరీతంగా పంపిణీ చేస్తూ ఓటర్లను తమ వైపు మళ్లించుకునేందుకు ప్రయత్నం చేస్తుంది. మరోపక్క వాలంటీర్లను అడ్డం పెట్టుకుని దొంగ ఓట్లను చేర్చుకున్న వైకాపా నేతలు ఆగడాలపై అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు ఉదాసీనత వైఖరి అవలంభిస్తున్నారు. మరో పక్క తెలుగుదేశం పార్టీ తమ మనుగడను కాపాడుకునేందుకు ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారంలో కూడా ముందుకు వెళ్తుంది. మొత్తం మీద ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల కోసం ఎవరికివారే ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నెల 13వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. నేటితో ప్రచారం ముగియ నుంది. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా నలుగురు కలిసినా ఎంఎల్‌సి ఎన్నికలపైనే వాడీవేడిగా చర్చ జరుగుతుంది. బరిలో ఉన్న అధికార పార్టీ ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్ర పాలన విశాఖపట్నం నుంచి ప్రారంభించాలని చూస్తుంది.

దొంగ ఓట్లతో ప్రారంభం

ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓట్లు చేర్పించే దగ్గర నుంచి డబ్బు పంపిణీ వరకు వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని దుర్వినియోగం చేస్తుంది. ఇష్టానుసారం దొంగ ఓట్లను నమోదు చేసుకున్నారు. దీనిపై సీపీఐ, సీపీఎం, తెలుగుదేశం అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ పాస్ కాని అభ్యర్థులు కూడా ఓట్లు ఉండటంతో వైకాపా ఎంతకు బరి తెగించిందో అర్థం అవుతుంది.

ఓటుకు రూ. 5వేలు

ఎంఎల్‌సి ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో అధికార పార్టీ వైకాపా ఉపాధ్యాయ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా డబ్బును విచ్చలవిడిగా పంపిణీ చేస్తుంది. ఒక్కో ఉపాధ్యాయునికి ఐదు వేల రూపాయల వరకు డబ్బులు పంపిణీ చేస్తే ఓట్లు కొనుగోలు చేస్తుంది. పీడీఎఫ్ అభ్యర్థులకు మద్దతు ఎక్కువ ఉండటంతో దానిని తగ్గించేందుకు డబ్బును ఎర చూపుతుంది. డబ్బుకు లొంగనివారి పట్ల బెదిరింపులకు బరి తెగిస్తున్నారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఓట్లకు ఒక్కొక్క నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జిలను ఏర్పాటు చేసి దగ్గరుండి మరీ డబ్బులు పంపిణీ చేస్తున్నారు. ఒక ప్రకాశం జిల్లాలోనే 7464 మంది ఉపాధ్యాయ ఓట్లు ఉండగా వారందరికీ డబ్బులు పంపిణీ చేసే పనిలో అధికార పార్టీ నిమగ్నమై ఉన్నప్పటికీ చాలా మంది పీడీఎఫ్ మద్దతు దారులు ఉపాధ్యాయులు డబ్బును తీసుకునేందుకు సిద్ధంగా లేకపోవడం విశేషం.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ముమ్మర ఏర్పాట్లు

మరోపక్క ఈ నెల 13న జరగనున్న ఎంఎల్‌సి ఎన్నికలకు అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. బ్యాలెట్ బాక్సులను, బ్యాలెట్ పేపర్లను శుక్రవారం జిల్లా ఎస్పి మల్లిక గర్గ్ పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి జిల్లా జాయింట్ కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుంది. అధికారులు కూడా ఎంఎల్‌సి ఎన్నికల ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

కౌలు రైతుల జిల్లా సదస్సు జయప్రదం చేయండి

ఏపీ రైతు సంఘం జిల్లా సమితి అధ్యక్షుడు డి.శ్రీనివాస్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఈ నెల 17న ఒంగోలులో జరుగు కౌలు రైతులు జిల్లా సదస్సు జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా సమితి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ అన్నారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గణనీయంగా కౌలు రైతులు వున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అదివృద్ధికి రైతుల సంక్షేమానికి అందచేస్తున్న పథకాలు కౌలు రైతులు అందడం లేదన్నారు. పంట సాగుదారు హక్కు చట్టం2019 సవరించి భూయజమానికి సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 55 సంత్సరాలపై బడిన కౌలు రైతులకు ప్రతి నేల 10వేల రూపాయలు పింక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రేట్లు నిర్ణయించడానికి కౌలు రైతుల ధరల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ అయిన కౌలు రైతులు కలసి కట్టుగా ఉద్యమించి తమ హక్కులు కాపాడుకోవడానికి ఒంగోల్‌లో ఏర్పాటు చేసిన కౌలు రైతుల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా రావినూతల కోటి

విశాలాంధ్ర - శింగరాయకొండ : ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షునిగా రావినూతల కోటి మాదిగను వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య ప్రకటించారు. ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు ఆయన నియామకాన్ని బ్రహ్మయ్య మాదిగ ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ సంస్థ అభివృద్ధికి, ఎబిసిడి వర్గీకరణకు కృషి చేయాలని బ్రహ్మయ్య మాదిగ కోటి మాదిగను కోరారు.

వాక్సినేషన్ వేగవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : వాక్సినేషన్ ప్రక్రియను భాగవతం చేయాలని ఎంపీడీవో తాతపూడి సుకుమార్ కోరారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయులు ఆరోగ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. డాక్టర్ ఫిరోజ్ మాట్లాడుతూ దగ్గు జలుబు తుమ్ములు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత డాక్టర్లను సంప్రదించి పరిష్కారాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దాసు ప్రసాద్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని విద్యా సంస్థలకు సెలవు ఇవ్వాలి

ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీసీహెచ్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - ఒంగోలు : ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు అన్నిం టికీ సోమవారం సెలవు ప్రకటించాలని ఎస్.టీ.యు ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సి.హెచ్. వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటుహక్కు వినియోగం ప్రధానమన్నారు. ముఖ్యంగా ప్రస్తుత శాసన మండలి ఎన్నికల్లో ఉపాధ్యాయులే ప్రధానమైన ఓటర్లన్నారు. సెలవు ప్రకటన విషయం గందరగోళంగా మారిందని, ఉపాధ్యాయులను తీవ్ర నిరాశకు గురి చేస్తోందని తెలిపారు. వెంటనే ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని, అన్ని విద్యా సంస్థలకు సెలవు మంజూరు చేయాలని కోరారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు టిబి యూనిట్ పరిధిలోని క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార నిమిత్తంజిల్లా క్షయ నివారణ కార్యాలయం నుండి జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ డి. సురేష్ కుమార్ గిద్దలూరు టీబీ యూనిట్ పరిధిలోఉన్న వ్యాధిగ్రస్తులకు ఫుడ్ బాస్కెట్ను పంపిణీ చేశారు. ఈ బాస్కెట్‌లను సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ టిబి వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం చాతిలో నొప్పి రావడం, కళ్ళెతో కూడిన రక్తం పడటం, బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి కళ్ల పరీక్ష చేయించుకోవాలన్నారు. ఎవరైతే టీబీవ్యాధి బారిన పడతారో వాళ్లకు ఆరు నెలల పాటు ఉచితంగా మందులతో పాటు నెలకి 500 రూపాయలు పారితోషకం ఇవ్వబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ ముంతాజ్, అర్బన్ హెల్త్ క్లినిక్ డాక్టర్స్ మధు, భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు.

కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్ల ప్రచారంలో భాగంగా కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం గాయంవారిపల్లి, వేములపాడు లింగంగుంట్ల, మహ్మదాపురం గ్రామలల్లో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఓటర్లకు కరపత్రాలు అందజేసి ఈనెల 13వ తారీఖున జరగనున్న తూర్పు రాయలసీమ గ్రాడ్యువేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కి మొదటి ప్రాధాన్యత ఓటు, మరియు మీగడ వెంకటేశ్వరరెడ్డికి రెండో ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య,మల్లెల తిరుపతయ్య,కోతుల సుబ్బారావు, వెంకటేశ్వర్లు, బెల్లంకొండ నాగూరు, చిన్న కోటిరెడ్డి జట్టుబోయిన గంగరాజు పాల్గొన్నారు.

వ్యవసాయ పద్ధతులపై అవగాహన కలిగించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : రైతులకు నూతన టెక్నాలజీతో కూడిన వినూత్న వ్యవసాయ పద్ధతులపై అవగాహన కలిగించాలని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలులో ఉన్న ప్రతి పథకం రైతులకు చేరువ అయ్యే విధంగా వారికి ఉపయోగపడే విధంగా గ్రామ వ్యవసాయ సహాయకులు, సలహా మండలి సభ్యులు కృషి చేయాలని ఆయన తెలిపారు. రైతులకు, రైతు భరోసా కేంద్రాలకు సలహా మండలి సభ్యులు అనుసంధానకర్తలుగా వ్యవహరించాలని అప్పుడే సమాచారం తగిన సమయంలో రైతులకు అందుతుందని ఆయన తెలిపారు. వేసవి పంటల గురించి, నీటి యాజమాన్య పద్ధతుల గురించి, వ్యవసాయ లాభసాటిగా ఉండే పద్ధతుల గురించి, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎప్పటికప్పుడు రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నాగరాజు, రాజ సుందరి, ప్రకృతి వ్యవసాయ సాగు ఇంచార్జ్ నరసింహులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, మండల సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు మన్నేపల్లి చంద్రమౌళి హఠాన్మరణం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి ముఖ్య అనుచరుడు మన్నేపల్లి చంద్రమౌళి (56) శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. మన్నేపల్లి చంద్రమౌళి గతంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉంటూ కాశిరెడ్డికి నమ్మినబంటుగా సీఎస్‌పురం మండలంలో అన్ని కార్యక్రమాల్లో వ్యవహరించేవారు. శుక్రవారం తెల్లవారు జామున చంద్రమౌళికి గుండెపోటు రావడంతో 108లో పామూరుకు తరలిస్తుండగా మృతి చెందాడు. చంద్రమౌళి మృతివార్త తెలుసుకున్న మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో కనిగిరి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ, జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైసీపీ నాయ కులు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, ఇండ్లా బాలయ్య, మేకల బాలు, బీటీరెడ్డి, మిటికాల గురవయ్య, దుగ్గిరెడ్డి జయరెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిల్లా వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, టీడీపీ నాయకులు బోయళ్ల తిరుపతిరెడ్డి, దాసరి మల్లికార్జున్ తదితరులు ఉన్నారు. కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ఫోన్‌లో వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి ఓదార్చారు. చంద్రమౌళి అకాల మృతి పట్ల బాబురావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

మత్తు పదార్థాలపై అవగాహన

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలోని జాన్సీ కాలేజీలల్లో డ్రగ్స్ మత్తు పదార్థాలపై జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సంకల్పం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దర్శి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య, దర్శి ఎస్ఐ రామకృష్ణ, జాన్సీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి దర్శి సిఐ జె రామకోటయ్య మాట్లాడుతూ యువత విద్యార్థులు డ్రగ్స్‌కు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విలువైన జీవితాన్ని విద్యార్థి దశలోనే క్రమశిక్షణ మంచి ఆలోచనలు మంచి అలవాటులతోనే అత్యున్నత శిఖరాలకు చేరుకుంటారని చెడు వ్యసనాల వల్ల విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదని విద్యార్థులు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ముందుకు వెళ్ళాలని తెలియజేశారు. అదేవిధముగా స్టూడెంట్స్‌కి బ్రోచర్స్ పంచి వారికి డ్రగ్స్ పైన క్విజ్ పెట్టి వారికి డ్రగ్స్ నిర్మూలన పైన అవగాహన కలిగించినారు. మహిళా పోలీసులు, జాన్సీ కాలేజ్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ 104 ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని వైద్యాధికారి బి.మధు శంకర్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నాయుడుపాలెం గ్రామంలో గల డాక్టర్ వైయస్సార్ హెల్త్ క్లినిక్ నందు శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మధు శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల లోని పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ఉన్నవారిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గ్రామాలకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో 74 రకాల మందులు12 రకాల టెస్టులు, నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఈ శిబిరాలకు వచ్చి వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎస్కేయంయం సుభాని, సిహెచ్‌ఓ రత్నకుమారి, 104 డీఈవో వెంకట ప్రసాద్, ఏఎన్ఎం శిరీష, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని రాజుపాలెం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి పుట్టినరోజు సందర్భంగా వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కొమరోలు మండలం రాజుపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేయడం జరిగింది. వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గాయంత్రి పుట్టిన రోజు సందర్భంగా 10తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేయడం జరిగిందని, జిల్లా వైస్ గవర్నర్ కందగట్ల వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లి దండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకోని రావాలి అని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రోస్ సులోచన వాసవి క్లబ్స్ అధ్యక్షులకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

శ్యాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఈ నెల 13వ తేదీన జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ పార్టీ తరపున పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని హనుమంతుని పాడు మండల మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. శుక్రవారం వేములపాడు గ్రామంలో ప్రజలకు కరపత్రాల అందజేశారు. బలరామిరెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల స్థానం నుంచి పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి భారీ మెజార్టీ రావడం కనిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యక్కంటి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ, మద్ది తిరుపతయ్య, ఆదినారాయణ, చెక్క రామకృష్ణ, రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

ఏపీ జేఏసీ నిరసన

విశాలాంధ్ర-ఒంగోలు : ఉద్యోగ, ఉపాధ్యాయ, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులపై ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఎపి జెఎసి అమరావతి నాయకులు నల్ల బ్యాడ్జిలు ధరించి స్థానిక కలెక్టరేట్‌లో నిరసన తెలిపారు. ఎపి జెఎసి అమరావతి జిల్లా ఛైర్మన్ ఆర్‌విఎస్ కృష్ణమోహన్, కలెక్టరేట్ అధ్యక్షులు ఊతకోలు శ్రీనివాసరావు, జిల్లా సెక్రటరీ వెంకటేశ్వరరెడ్డి, కలెక్టరేట్ రెవిన్యూ వింగ్‌తో పాటుగా అన్ని శాఖల ఉద్యోగులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన ఐటీడీఏ పీఓ రవీంద్రారెడ్డి

విశాలాంధ్ర - త్రిపురాంతకం : రాజుపాలెం గ్రామ సచివాలయాన్ని ఐటిడిఎ పీఓ రవేంద్రారెడ్డి శుక్రవారం సందర్శించారు. ముందుగా సిబ్బంది యొక్క పనితీరుని అడిగి తెలుసుకున్నారు. సచివాలయం రికార్డులను పరిశీలించి తప్పక సర్టిఫికేట్ జరి రికార్డులు నమోదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కల్యాణీ, డిజిటల్ అసిస్టెంట్ వెలుగొండ రెడ్డి, సచివాలయం సిబ్బంది వున్నారు.

లిక్కర్ డాన్ శ్యాంప్రసాద్‌రెడ్డిని ఓడించండి

విశాలాంధ్ర-పామూరు : కల్తీ సారాతో అనేకమంది మరణానికి గురి అయిన లిక్కర్ కేసులో డాన్‌గా ఉన్న శ్యాం ప్రసాద్‌రెడ్డిని ఓడించాలని, ఉద్యోగ నిరుద్యోగ శ్రామికుల సమస్యలను శాసన మండలలో గట్టిగా వాణిని వినిపించ గలిగిన కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఓటర్సను కలసి అభ్యర్థించారు. శుక్రవారం మండలంలోని గుమ్మనంపాడు, రావిగుంటపల్లి తదితర గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి అడిసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, గల్లా చెన్నయ్య, పువ్వాడి వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్) దేవరపు మాల్యాద్రి, గుంటుపల్లి శ్రీను పాల్గొన్నారు.

నల్లపాటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని గుమ్మనం పాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గృహములో ప్రవేశించారు. గురువారం ఉదయం నూతన గృహ ప్రవేశంలో నల్లపాటి శ్రీనివాసులు దంపతులు నిర్వహించిన సత్యనారాయణ వ్రతంలో కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, గల్లా చెన్నయ్య, అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, చల్లగండ్ల శ్రీనివాసులు, ఇర్రి కోటిరెడ్డి దేవరపుమాల్యాద్రి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు ప్రచారం

ఓట్లు అభ్యర్థిస్తున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : తూర్పు రాయలసీమ నుంచి పట్టభద్రులు స్థానానికి వైసీపీ బలపరిచినఅభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, పి.చంద్రశేఖర్ రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జేసిఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మానందరెడ్డిలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మండలంలోని శంకరాపురం, గంగసపాలెం గ్రామాలలో శుక్రవారం పట్టబద్దుల ఇంటింటికి తిరుగుతూ పట్టభద్రులను కలుస్తూ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. గ్రామాల్లో పట్టభద్రుల ఇంటిదగ్గరకు వెళ్లి బ్యాలెట్ నమూనా పత్రాలు అందజేసి పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డి, పి.చంద్రశేఖర్ రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓటర్లు, నాయకులు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణను ఆపండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని బృందావనం వద్ద గల అద్దంకి దర్శి రహదారి పక్కన గల చెరువును ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా ఆక్రమించు కున్నారని విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన కొందరు తహసిల్దార్ ఎస్ ఉషారాణికి శుక్రవారం అర్జీ అందజేశారు. వివరాల్లోకి వెళితే సర్వేనెంబర్ 59లో చాపల చెరువు ఉంది. దానికి ఆనుకొని ఉన్న భూమి యజమానులు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులను ప్రోత్సహిస్తూ వెంచర్లు వేస్తున్నారన్నారు. పట్టా భూములు సాకుతో చెరువు ఆక్రమించుకొని ఆర్ అండ్ బి రోడ్డుకు బాటా ఏర్పాటు చేసుకోకుండా, చెరువు భూమిలో బాటను ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఆక్రమణ గుర్తించి విచారణ చేపట్టి ఆక్రమణదారులపై చర్యలు తీసు కోవాలన్నారు. ప్రభుత్వ భూములు కాపాడి అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు తహసిల్దార్ కు అర్జీ అందజేసిన వారిలో దాసరి ఏలియా, డి.పిచ్చయ్య, పి.గాలయ్య, కే కోటేశ్వరరావు, డి.యాకోబు, ఏబు, జి పోలయ్య, డి నరేష్, డి.ప్రసాద్, పి.దావీదు, డి.యోహాన్, ఎన్.ఏసు, డి.కోటేశ్వ రరావు, అర్జీ అందజేసిన వారిలో ఉన్నారు.

వైసీపీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-గిద్దలూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశానుసారంగా మండలంలోని పొదలకొండపల్లి గ్రామ పంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు చేరెడ్డి జయరామిరెడ్డి, ఆవుల రాజగోపాల్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటు హక్కున్న ప్రతి ఒక్కరి ఇంటింటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరిగి ప్రచారం చేశారు. వారు మాట్లా డుతూ వైసీపీ బలపరచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించు కునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఎన్నికల నిబంధలు ప్రతి ఒక్కరూ పాటించాలి

ఎస్పీ మలిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 13న జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఒంగోలులోని పీవీఆర్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ వద్ద శుక్రవారం జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాలను, ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ బాక్స్‌లు భద్రపరిచే ప్రదేశం వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, సెక్యూరిటీ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలిం చారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద గార్డులు 24×7 అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులు స్ట్రాంగ్ రూంలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుం డాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట భద్రత మరియు బందోబస్త్ ఏర్పాటు చేశామని, ఎన్నికలు పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, విజయ వంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల నిబంధలు ప్రతి ఒక్కరు పాటించాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అభ్యర్థులు, రాజకీయ పక్షాల నాయకులు, ఓటర్లు గొడవలకు పోకుండా ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు.

ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలి

అభ్యర్థులు, ఓటర్లు, ఏజెంట్లు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలి. ఆర్ఓ అధికారి యొక్క ఉత్తర్వులు తూచా తప్పకుండా పాటించాలి. పోలింగ్ నిర్వహించే అధికారులతో సహా ఎవరు పోలింగ్ కేంద్రాలలోనికి నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలను తీసుకువెళ్లరాదు. ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు మొబైల్ ఫోన్స్, ఐ పాడ్, టాబ్స్ మరియు ఇతర ఎలెక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి తీసుకువెళ్ళడానికి అనుమతిలేదు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్లు అమలులో ఉంటున్నందున ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు గాని పాల్పడటం వంటివి చేయరాదు. పోలింగ్ జరుగు తేదీకి 48 గంటల ముందే ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయాలి. అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేసే ఎటువంటి పనులు చేయరాదు. ఎవరైనా పోలింగ్ బూతు లోపల ఫోటోలు, వీడియోలు తీసి ఎన్నికల నియమాలకు విరుద్ధంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఎన్నికల నేపథ్యంలో మద్యం దుకాణాలు తేదీ:11.03.2023 న సాయంత్రం 4 గంటల నుండి 13.03.2022 సాయంత్రం 4 గంటల వరకు మూసివేయాలి. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లం ఘించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా ఎలక్షన్ కమిషన్ వారికి, స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్నారు. ఎస్పీ వెంట ఏఎస్‌పి (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, డీఎస్పీ డీఎస్పీ బి.మరియా దాసు, ఒంగోలు డిఎస్పీ యు.నాగరాజు, ఒంగోలు వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు, రెవిన్యూ అధికారులు ఉన్నారు.

పోలీసు సిబ్బంది సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

- ఎస్పీ మలిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జిల్లా పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలను పరిష్కరించుటకు శుక్రవారం ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సంక్షేమ దివస్ (గ్రీవెన్స్ డే) ను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్, యొక్క సస్పెండ్ నుండి రిలీవ్ మరియు ఇతర సమస్యలు గురించి ఎస్పీకి విన్నవించు కున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను కూలంకషంగా విని వాటిని సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమ స్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత డిపిఓ అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిచ్చి వారి సమస్యలను గురించి నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది స్వయంగా తమ సమస్యలను విన్నవించిన వెంటనే వాటిపై సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొల గించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్య టమే లక్ష్యమని తెలిపారు. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వర రావు, ఐసీసీఆర్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఎస్సై జె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్యాం ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-కనిగిరి : ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శ్యాంప్రసాద్ రెడ్డిని అత్యధిక ఓట్లతో గెలిపించాలని జడ్పిటిసి కస్తూరి రెడ్డి శుక్రవారం కనిగిరి మండలం గుడిపాడు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ దామిరెడ్డి నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ సమస్యల పరిష్కారం కోసం శ్యాం ప్రసాద్ రెడ్డిని, ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సింగిల్ విండో ప్రెసిడెంట్ సంగు సుబ్బారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ అట్లా రామచంద్రారెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు ప్రారంభించిన ఎంపీపీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని నరవ గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి తిరుణాల సందర్భంగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను శుక్రవారం ఎంపీపీ కడప లక్ష్మీ వంశీధర్‌రెడ్డి ప్రారంభించారు. సీనియర్ విభాగంలో పోటీల గాను 12 జతల ఎద్దు పాల్గొన్నాయి. అనంతరం ఎంపీపీ కడప లక్ష్మీ వంశిధర్‌రెడ్డి కమిటీ మెంబెర్స్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి, వైసిపి నాయకులు వెంగళ్‌రెడ్డి, పాండురంగారెడ్డి, నియోజకవర్గంలోని ఆరు మండలాలు చెందిన గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర - గిద్దలూరు : నియోజకవర్గ పట్టభద్రులారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశానుసారంగా గిద్దలూరు మండలం కొంగలవీడు గ్రామ సర్పంచ్ శ్రీమతి లక్ష్మీప్రసన్న గారి భర్త రాజ భూపాల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటు హక్కుఉన్న ప్రతి ఒక్కరి ఇంటింటికి శుక్రవారం ఉదయం చంద్రారెడ్డి పల్లె కొంగలవీడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ బలపరచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి గారిని, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రాడ్యుయేట్ ఓటర్లలో చైతన్యం కలిగించి వైసిపి అభ్యర్థులకు ఓటు వేసేందుకు ప్రోత్సహించాలని పట్టభద్రులకు, టీచర్లకు, పార్టీ నాయకులకు సూచించారు.

నిజాయితీకే ఓటు వేయండి

పీడీఎఫ్ అభ్యర్థులతోనే న్యాయం - ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకుల పిలుపు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : శాసన మండలి ఎన్నికలు ముంగిట్లోకి వచ్చేశాయి. పలువురు అభ్యర్థులు రకరకాల వాగ్దానాలతో, కొందరయితే తాయిలాలతో మనముందుకు వస్తున్నారు. రంగురంగుల కరపత్రాలతో, పోస్టర్లతో మన మనస్సును గెలవాలని ఎంతో ప్రయత్నం చేసుకున్న పాలకపార్టీకి బుద్ధి చెప్పాలని శుక్రవారం పుల్లలచెరువులో విలేకర్ల సమావేశంలో ఏఐటీయూసీ సిఐటియు నాయ కులు రఘురాం, శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యారంగం గురించి నిరుద్యోగులకు కష్టాలు గురించి, ఉపాధ్యాయ, ఉద్యోగవర్గం పట్ల ప్రభుత్వ వైఖరి గురించి, కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ సిబ్బంది గురించీ, ప్రైవేటు విద్యాసంస్థల్లోని టీచర్ల, ఉద్యోగుల గురించి, మాట్లాడుతున్న వారెవరు వారికే ఓటు వేయం దన్నారు. మనం సామాన్యులనే గెలిపించాలి. పిడిఎఫ్ ఎమ్మెల్సీలకు తప్ప మరెవ్వరికీ ఈ చరిత్రలేదు. ప్రస్తుతం పిడిఎఫ్ అభ్యర్థులు తప్ప మరెవ్వరూ దీనికి సరిపోరుఅని వారు తెలియజేశారు ప్రస్తుతం పిడిఎఫ్ తరపున పోటీచేస్తున్న పి.బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వ రరెడ్డి కూడా ఎంతో నిజాయితీ, త్యాగంతో ఉద్యమాలకు నాయకత్వం వహించిన వీరు కూడా పి.డి.ఎఫ్. ఎం.ఎల్.సి.ల వారసత్వాన్ని కొనసాగించడానికి అవకాశం కల్పించమని కోరుతున్నారు. ఈ ఇద్దరు అభ్యర్థులకు మద్దతు తెలియజేయాల్సిన బాధ్యత. మేధావులు, డాక్టర్లు, లాయర్లు, ఉపాధ్యాయులు, ఉద్యో గులకు, నిరుద్యోగులుపై ఉందన్నారు. ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు శాసనమండలి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న పొక్కిరెడ్డి బాబురెడ, మీగడ వెంకటేశ్వ రరెడ్డిలకు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా వారు కోరారు.

13న పోలింగ్

ప్రకాశం - నెల్లూరు- చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి బ్యాలెట్ పేపర్‌లో సీరియల్ నెం. 21, పేరు ఎదురుగా 1వేసి గెలిపించాలని అలాగే ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం శాసనమండలి అభ్యర్థి బాబురెడ్డి పొక్కిరెడ్డి బ్యాలెట్ పేపర్లో సీరియల్ సం, 6వ పేరు ఎదురుగా 1 చేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సిఐటియు మండల నాయకులు జి.వెంకట గురునాథం బాణాల రామయ్య డి.శేషగిరిరావు రాజా రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ గుంటక తిరపతిరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థి శాంప్రసాద్‌రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జెడ్పిటిసి సంఘం జిల్లా అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి పట్టభద్రులను కోరారు. శుక్రవారం మండలంలోని మొగులూరు పంచా యతీలో పట్టభద్ర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13వ తేదీ జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థి శ్యాం ప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను సముచిత స్థానం కల్పిస్తూ సంక్షేమ పథకాలను ఎవరి ప్రభావం లేకుండా ప్రజలకు అర్హత కలిగి ఉంటే ప్రజల వద్దకు పాలన జగనన్నతో సాధ్యమైందని వారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సచివాలయ మండల కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, మండల కన్వీనర్ వెంకట్ రెడ్డి నాని నారాయణ, ఏటీఆర్, రైతు అధ్యక్షులు శివరామి రెడ్డి, సుధీర్ పాల్గొన్నారు.

శ్యాం ప్రసాద్‌రెడ్డి విజయం తథ్యం

- గంగసాని, యాదాల

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కంబాలాదిన్నె, పామూరు తదితర గ్రామాలలో శుక్రవారం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాం ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, వైసీపీ మండల యువజన అధ్యక్షులు పామూరు పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్‌లు వేరువేరుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఓటర్సును కలిసి అభ్యర్థించారు. ఈనెల 13వ తేదీన జరగనున్న తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుండి వైసీపీ మద్దతుతో పోటీ చేస్తున్న శ్యాం ప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికల ప్రచారంలో జడ్పీటీసీ సభ్యులు చప్పిడి సుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, నీలం వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీఐ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని కంభం సీఐ రాజేష్ శుక్రవారం పరిశీలించారు. ఎస్సై మాధవరావు పాల్గొన్నారు.

సాయి రామ్ పెయింట్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-బేస్తవారిపేట : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో ఏర్పాటుచేసిన సాయి రామ్ పెయింట్ దుకాణంను గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు శుక్రవారం ప్రార ంభించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసురారెడ్డి, జడ్పీటీసీ బండ్లమూడి వెంకట రాజయ్య, దుకాణం నిర్వాహకులు వెంకటేశ్వరరెడ్డి, పల్నాటి శేఖర్‌రెడ్డి, ఆవుల రమణారెడ్డి, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు

బహుజన అభ్యర్థి వీరభద్రాచారిని గెలిపించండి

విశాలాంధ్ర-ఒంగోలు : తూర్పు రాయల సీమ పట్టభద్రుల శాసన మండలి బహుజన అభ్యర్థి వీర భద్రాచారిని గెలిపిం చుకుందామని యస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ, బహుజన నాయకులు పిలుపు నిచ్చారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పైచట్ట సభలో చర్చించేందుకు వీర భద్రా చారి లాంటి అవగాహన కలిగిన వారిని ఎన్నిక చేసుకోవాలని మైనారిటీ నాయకులు షేక్ అజీజ్ పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ, టీడీపీ, బీజేపీ ఆఖరకు పి.డి.ఎఫ్ నాయ కత్వం కూడా రెడ్డి అభ్యర్థులను నిలిపి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలను విస్మరించారని దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు చప్పిడి వెంగళరావు విమర్శించారు. బహుజనులను విస్మరించిన పాలక, ప్రతిపక్ష పార్టీలను ఈ ఎన్నికలలో ఓడించాలని బీఎస్పీ రాష్ట్ర కోశాధికారి కాకి ప్రసాద్ బహుజనులకు పిలుపు నిచ్చారు. అభ్యర్థి వీర భద్రా చారి మాట్లాడుతూ ఉద్యోగ,నిరుద్యోగ యువతకు, సామాన్య మధ్యతరగతి ప్రజల గొంతుకగా చట్టసభలో పనిచేస్తానని, ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

డ్రగ్స్ నియంత్రణకు విద్యార్థులు కృషి చేయాలి

విశాలాంధ్ర - శింగరాయకొండ : డ్రగ్స్‌ను నిరోధించడంలో శింగరాయకొండ యువత పోలీసుశాఖకు సహకరించాలని ఎస్ఐ ఫిరోజాఫాతిమా ఆకాంక్షించారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాలలోనూ, పిఎన్‌సిఎ కళాశాలలోనూ జరిగిన కార్యక్రమాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు, యువతీ యువకులు మత్తుపదార్థాలకు ఎంత దూరంగా ఉంటే భవిష్యత్ అంత బాగుంటుందన్నారు. ఈకార్యక్రమంలో శింగరాయకొండ ఎఎస్ఐ మహబూబ్‌భాషా, మహిళా పోలీసులు పాల్గొన్నారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్‌కు, గంజాయి వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థుల చేత ఎస్ఐ ప్రతిజ్ఞ చేయించారు.

వివాహ వేడుకల్లో మద్దిశెట్టి

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసిపి ఇంచార్జ్ మద్దిశెట్టి రవీంద్ర శుక్రవారం మండల కేంద్రమైన తాళ్లూరులో జరుగుతున్న ఒక వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కోట వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, దర్శి మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు ఐ వేణుగోపాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ యాడిక శ్రీనివాస్‌రెడ్డి, బెల్లం కొండ వారి పాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, మల్కాపురం సర్పంచ్ ఎస్.కె కాలేశావలి, గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

చీమకుర్తి జడ్పీటీసీ వేమా పిలుపు

విశాలాంధ్ర-చీమకుర్తి : ఉన్నత విద్యావంతులు రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని అందుకు ఈ నెల13న జరగబోయే పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని చీమకుర్తి జడ్‌పిటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. చీమకుర్తిలో జడ్‌పిటిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత సచివాలయ వ్యవస్థను మరియు వాలంటీర్ వ్యవస్థ ద్వారా 6 లక్షల పైచిలుకు యువతకు ఉపాధి కల్పించడంతోపాటు అందులో రెండు లక్షల ఏడు వేల మందికి శాశ్వత ఉద్యోగాల కల్పన చేయడం ద్వారా లక్షల కుటుంబాలకు మేలు జరిగిందని, నిత్యం ప్రజల కోసం పనిచేసే శ్యాంప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలను శాసనమండలికి పంపడం ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనతో పాటు అనేక రకాల మేలు జరుగుతుందని వేమా శ్రీనివాసరావు తెలిపారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకమైందని జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో యువతీ యువకుల కుటుంబాల్లో ఆర్థిక స్వావలంబనతో పాటు వెలుగులు నింపారని వేమా శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు మరియు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు తమ ఓటును తప్పనిసరిగా వినియోగించుకుని వైసిపి బలపరిచిన ఇరువురు అభ్యర్థుల మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా గిరిజన భవన్ అభివృద్ధి కమిటీ చైర్మన్ పేరం శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు కూడల మాలకొండయ్య, ఎస్‌సి నాయకులు పిల్లి కోటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ వేమా ఎలమంద, సోషల్ మీడియా కన్వీనర్ పాలడుగు సుబ్బారావు, ధూపాటి సత్యం, చింతలపాలెం ఎలమంద బాబు, వేమా సింగయ్య, వేమా ఎలమందయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - శింగరాయకొండ : వైసిపి బలపరిచిన ఉపాధ్యాయ, పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిం చాలని కోరుతూ కొండెపి నియోజక వర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు శుక్రవారం శింగరాయ కొండలోని బాలాజీ నగర్, శింగరాయకొండ ప్రాం తాల్లో ఓటర్లను కలిసి ప్రచారం నిర్వ హించారు. వైసిపి బలపరిచిన పట్ట భద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యాం ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిలకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

బింగినపల్లిలో.. మండలంలోని బింగినపల్లి గ్రామంలో వైసిపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ వైస్ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్లు, వైసిపినాయకులు ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. వైసిపి మద్దతు తెలిపిన అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.